డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం..

మాట్లాడుతున్న రమేష్

ఖమ్మం, ఆగస్టు 4: సమాజంలో డ్రగ్స్ మహమ్మారిని తరిమేసి యువత జీవితాల్లో చిరుదివ్వెలు వెలిగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు కవులు తమ కవితల ద్వారా ఉద్ఘాటించారు. అక్షరాలతోవ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్‌లో ఆదివారం ఉదయం 'డ్రగ్స్ మత్తులో భారతం' అనే అంశంపై కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుంకరి రమేష్ మాట్లాడుతూ.. నేడు సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రజలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ఉపాధ్యాయులు సయ్యద్ షఫీ, వై.దేవయ్య, గాజుల భారతి, మద్దినేని జ్యోతి, పంజాల ఐలయ్య, కవి, రచయిత ఇబ్రహీం నిర్గుణ్, రాజుపేట రావుబ్రహ్మం, కొత్తపల్లి కృష్ణారావు, రెంటాల చిన్న హుస్సేన్, శోభనాద్రి, రేళ్ల శ్రీనివాస్, మందుల వీరభద్రం, సబ్బు నాగయ్య, రవి కొమ్ము, ఏ.నాగేశ్వరరావు, దారా శ్రీకాంత్, కన్నె వీరబ్రహ్మయ్య చారి పాల్గొన్నారు.

స్తంభాద్రి సేవాసమితి ఆధ్వర్యంలో గోదాణా వితరణ

గోశాలకు దాణా వితరణ చేస్తున్న సేవాసమితి బాధ్యులు

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 4: ప్రతి అమవాస్య రోజున నగరంలోని ఏదేని గోశాలకు దాతల సహకారంతో గోదాణా వితరణ చేస్తున్న స్థంబాద్రి సేవాసమితి మరోమారు తన ఔదార్యం చాటుకుంది. ఆదివారం అమవాస్య పురస్కరించుకొని సేవాసమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో గోదాణ వితరణ చేశారు. నగరంలోని దాల్‌మిల్లుల యజమానులు, సేవాసమితి స్నేహితుల సహకారంతో రూ.51వేల విలువైన వివిధ రకాల దాణాను సేకరించిన సమితి సభ్యులు అనంతరం గొల్లగూడెంలోని ఓం శ్రీకృష్ణ గోశాల బాధ్యులు ఓం నారాయణ ఖండేల్వాల్, కేసా హనుమంతరావు, రాజ్‌పుత్‌కు అందజేశారు. సేవాసమితి సభ్యులు లింగయ్య, మల్లేషం, రామారావు, సంపత్, భద్రయ్య, సుధీర్, నవీన్, ఎల్లారావు, నగేష్, భాస్కర్, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమించిన వ్యక్తులపై కేసు

ఖమ్మం రూరల్, ఆగస్టు 4: ప్రభుత్వ స్థలం అక్రమించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదైన ఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకున్నది. రూరల్ ఎస్సై రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముల్కపల్లి క్రాస్‌రోడ్ సమీపంలో సర్వే నెంబర్ 142లో 2022 సంవత్సరంలో నాటి కలెక్టర్ గౌతమ్ రూరల్ ఏసీపీ కార్యాలయం భవనం నిమిత్తం కెటాయించారు. అట్టి భూమిలోకి అక్రమంగా ప్రవేశించి చదునుచేసి అదే ప్రాంతంలో చిన్నతండాకు చెందిన బానోత్ వెంకన్న, కోత్తూరుకు చెందిన ఆడెపు కౌసల్య అక్రమంగా చొరబడి, షెడ్స్ ఏర్పాటు చేశారన్నారు. ఆదివారం ఉదయం బ్లూకోట్స్ సిబ్బంది గస్తీ తిరుగుతుండగా, గమనించిన బ్లూకోట్ సిబ్బంది చందులాల్ ఫిర్యాదు మేరకు వీరిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

వైరా టౌన్, ఆగస్ట్ 4: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నల్ల చెరువులో ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి పడి మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. సోమవరం గ్రామస్తుడు కంటిపూడి విజయ్(47), ఆదివారం చేపలు పట్టేందుకని చెరువులోకి దిగాడు. ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతిచెందాడు. కేసును ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు దర్యాప్తు చేస్తున్నారు.

ఒకే రోజులో ముగ్గురు మృతి

వైరా టౌన్, ఆగస్ట్ 4: వైరాలో ఆదివారం వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు మృతి చెందారు. 4వ వార్డులో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పదిమల పుష్పలత భర్త పదిమల వీరభద్రం, హైదరాబాద్ నుంచి వైరా వస్తూ, చౌటప్పల్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఎన్ఎస్‌పి కాలనీకి చెందిన మిషన్ భగీరథ కార్మికుడు సురేష్, అనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతి చెందారు. 14వ వార్డు ఎస్సీ కాలనీలో వైరా సొసైటీ విశ్రాంత ఉద్యోగి కొమ్ము రాములు మృతిచెందారు.

రేపు దివ్యాంగులకు బస్‌పాస్‌లు జారీ

ఖమ్మం, ఆగస్టు 4: ఈ నెల 6వ తేదీన మండలంలోని దివ్యాంగులకు ప్రత్యేక క్యాంప్ నిర్వహించి 50 శాతం రాయితీతో బస్ పాస్‌లు అందిస్తామని డిపో మేనేజర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్, ఒక ఫొటో, రూ.50 తీసుకొని మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయానికి ఉదయం 10గంటలకు రావాలని పేర్కొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, ప్రైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పడకేసిన పంచాయతీలు

నిధుల్లేక పల్లెల్లో నిలిచిన మౌలిక వసతుల కల్పన
పారిశుధ్య లోపంతో వ్యాధుల బారిన గ్రామస్తులు
విధుల నిర్వహణ పట్ల కార్యదర్శుల నిర్లక్ష్యం
మంత్రి ఆదేశాలూ ఖాతరు చేయని అధికారులు
మరోవైపు 40 డెంగీ కేసులు.. ఇద్దరి మృత్యువాత..

ఇస్లావత్‌తండాలో బురదమయంగా ఉన్న వీధులు

తిరుమలాయపాలెం, ఆగస్టు 4: మండలంలో గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పన కూడా నిలిచిపోయింది. పారిశుధ్యం పూర్తిగా లోపించడంతో దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. తద్వారా పల్లె ప్రజలందరూ వ్యాధుల భారిన పడుతున్నారు. ముఖ్యంగా కొన్ని గ్రామాలు విషజ్వరాలతో విలవిల్లాడుతున్నాయి. మరికొన్ని గ్రామాల్లో డెంగీ కేసులు కూడా అధికంగా నమోదవుతున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే మండలంలో 40 డెంగీ కేసులు నమోదయ్యాయి. పాతర్లపాడులో ఇటీవల జడల శ్రీనివాసు (47) అనే వ్యక్తి, తిరుమలాయపాలెంలో ఓ బాలుడు జ్వరంతో మత్యువాతపడిన విషయం విదితమే. ఇంకా పలు గిరిజనతండాల్లో ప్రజలు వ్యాధులబారిన పడుతున్నారు. ఇక వీధిలైట్లు కూడా లేక పలు ఇంకొన్ని గ్రామాల్లో చీకట్లోనే మగ్గుతున్నాయి. డీజిల్ లేని కారణంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు మూలనపడ్డాయి. మల్టీపర్పస్ వర్కర్లకు, మిషన్ భగీరథ కార్మికులకు నాలుగైదు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయి. మండలంలోని 40 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు గాను రూ.1.30 కోట్ల మేర నిధులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల విడుదలను ఆపిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం.. కొత్త నిధులను కూడా విడుదల చేయడంలేదు.

కేసీఆర్ పాలనలో 'పల్లె ప్రగతి'

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి సీఎం కేసీఆర్ తెచ్చిన పల్లెప్రగతి కార్యక్రమం పంచాయతీల రూపురేఖలు మార్చింది. గడచిన పదేళ్లుగా వర్షాకాలం మొదలుకాగానే అన్ని గ్రామాల్లోనూ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేవారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి పంచాయతీకు ట్రాక్టర్‌ను, ట్రక్కును ఏర్పాటు చేసి వీధులను శుభ్రం చేసేవారు. వీధుల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేవారు. ట్యాంకర్ ద్వారా హరితహారం చెట్లకు, నర్సరీల్లోని మొక్కలకు నీళ్లు పోసేవారు. సైడ్ కాలువల్లో పూడిక తీసి బ్లీచింగ్ చల్లించేవారు. దీంతో సీజన్ వ్యాధులు మటుమాయమయ్యేవి. డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ సహా ఇతర విష జ్వరాలు జాడే కన్పించేది కాదు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుధ్యాన్ని పట్టించుకోకపోడంతో పల్లెల్లో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. అటు పంచాయతీల కార్యదర్శులు కూడా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం, కనీసం మంత్రి ఆదేశాలనూ ఖాతరు చేయకపోవం వంటి కారణాలతో పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసినట్లయింది.

నిధుల కొరత వాస్తవమే..

పంచాయతీల్లో నిధుల కొరత ఉన్నమాట వాస్తవమే. అయినప్పటికీ అన్ని పంచాయతీల్లోనూ పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నాం. సైడు కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం, దోమలమందు పిచికారీ చేయడం వంటి పనులు చేపడుతున్నాం. ఇటీవల వర్షాలు కురవడం వల్ల వీధులు చిత్తడిగా మారాయి.
–సూర్యనారాయణ, ఎంపీవో

వీధులు మురుగులా మారాయి

గ్రామాల్లోని సైడు కాలువల్లో పూడికలు తీయడం లేదు. దీంతో మురికినీళ్లు నిలిచిపోయి గ్రామాలన్నీ మురుగుగుంతలుగా మారుతున్నాయి. వీధుల్లోకి బురద చేరుతోంది. దీంతో దోమలు వ్యాప్తిచెందుతున్నాయి. ఫలితంగా ప్రజలు జ్వరాలు భారిన పడుతున్నారు. మా తెట్టెలపాడు గ్రామంలో పారిశుధ్యం పూర్తిగా లోపించింది.
–పంతంగి రాము, తెట్టెలపాడు

నేటి నుంచి 'స్వచ్ఛదనం- పచ్చదనం'

మొక్కలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కూసంపూడి

సత్తుపల్లి/సత్తుపల్లి టౌన్, ఆగస్టు 4: సోమవారం నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే 'స్వచ్ఛదనం.. పచ్చదనం'లో ప్రతిఒక్కరూ పాల్గొనాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత ఆయన కడియం నుంచి తీసుకొచ్చిన మొక్కలు పరిశీలించారు. మున్సిపాలిటీలోని ప్రతి ఇంట్లో, వీధుల్లో విస్తృతంగా మొక్కలు నాటాలన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ తోట సుజలరాణి, మెప్మా సుజాత, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

పెనుబల్లి, ఆగస్టు 4: క్రమశిక్షణ నేర్పాలనే మంచి ఉద్దేశ్యంతో ఆంగ్ల ఉపాధ్యాయిని డీ శిరీష విద్యార్థులకు కటింగ్ చేసుంటారని, ఈ విషయాన్ని సహృదయంతో అర్థం చేసుకొని ఆమెపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని రచయిత ఎం రాంప్రదీప్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం కల్లూరులో శిరీషను కలిసి పాఠశాలలో జరిగిన వివరాలను తెలుసుకొని ఆమెకు సంఘీభావం ప్రకటించారు. విద్యార్థుల్లో మార్పు తీసుకురావడానికి ప్రతి ఉన్నత పాఠశాలలో కౌన్సిలర్స్‌ను నియమించాలని కోరారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బల్లలు ఏర్పాటు

పెనుబల్లి, ఆగస్టు 4: లయన్స్‌క్లబ్ ఆఫ్ సప్తగిరి వీఎం బంజర ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు దేశిన్ని శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో మండలంలోని చిన్నమ్మగూడెం తండాలో సోమవారం ఆరు సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు. డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌సలాం, ప్రెసిడెంట్ పోట్రు వెంకటేశ్వరరావు, సెక్రటరీ సుంకర సత్యనారాయణ, ట్రెజరర్ పొన్నగంటి వినాయకప్రసాద్ పాల్గొన్నారు.

ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు

ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకుంటున్న చిన్నారులు

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 4: స్నేహితుల దినోత్సవ వేడుకలను సత్తుపల్లిలో విద్యార్థులు, యువత, వివిధ వర్గాల ప్రజలు ఆనందోత్సహాలతో ఆదివారం జరుపుకున్నారు. ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కొనుగోళ్లతో దుకాణాలు రద్దీగా మారాయి. పిల్లల నుంచి పెద్దల వరకు స్నేహితులకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

రఘునాథపాలెం, ఆగస్టు 4: ఓ ఇంట్లో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఖానాపురం హవేలీ పోలీసులు ఆదివారం ఆ స్థావరంపై దాడి చేశారు. స్థానికుల కథనం ప్రకారం.. ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 13లోని ఓ ఇంట్లో కొందరు పేకాట ఆడుతుండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కాగా, ఆ నలుగురూ అడ్వకేట్లుగా సమాచారం.

పూర్వ స్నేహితుల శ్రమదానం

సత్తుపల్లి టౌన్, ఆగస్టు 4: స్నేహితుల దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి మండల ప్రాథమిక పాఠశాల, ఓల్డ్ యూపీఎస్ పూర్వ విద్యార్థులు, వారి బాల్య స్నేహితులు కలిసి సోమవారం ఫ్రెండ్‌షిప్ డే రాఖీలు కట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో శ్రమదానం చేశారు. చిత్తలూరి ప్రసాద్, పాండే సుధాకర్‌బాబు, పాకలపాటి మల్లికార్జున్, విష్ణువర్ధన్‌సింగ్, సుజన్‌రావు, నాగిరెడ్డి, అబ్రహం, రామారావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో శ్రమదానం చేసిన పూర్వ స్నేహితులు

ఉద్యమ నాయకులకు సన్మానం

మధిర, ఆగస్టు 4: ఏబీసీడీ వర్గీకరణకు సుప్రీంకోర్టులో అనుకూలంగా ఇచ్చిన తీర్పు రావడం హర్షించదగ్గ విషయమని మొండితోక జయాకర్, డాక్టర్ కోట రాంబాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్‌సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ఎమ్మార్పీస్ వ్యవవస్థాపకుడు మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మార్పీస్ ఉద్యమంలో పోరాడుతున్న వారిని సన్మానించారు. కూరపాటి ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్, బీఆర్ఎస్ నాయకుడు కోట లోకేష్, గద్దల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు బొబ్బిళ్లపాటి బాబురావు, బొబ్బిళ్లపాటి నగేష్, మేకల రమేష్, గుండ్ల రత్నబాబు, ఎంఎస్ఎస్ నాయకులు శ్యామ్, ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు మేకల వరయ్య, పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

మధిర, ఆగస్టు 4: మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని మధిర పట్టణ ఎస్సై సంధ్య హెచ్చరించారు. ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్‌తో చెక్ చేశారు. ఆమె మాట్లాడుతూ మద్యం సేవించి డ్రైవ్ చేస్తే మీ మీద ఆధారపడ్డ భార్య, పిల్లలు మానసిక క్షోభకు గురవుతారన్నారు.

మహిళ ప్రాణాన్ని కాపాడిన పోలీసులు

మధిర, ఆగస్టు 4: ఓ మహిళ ప్రాణాలు కాపాడిన ఘటన ఆదివారం మధిరలో చోటు చేసుకున్నది. మధిర–మోటమర్రి రైల్వేస్టేషన్ల మధ్య రైలు పట్టాలపై ఒక మహిళ అనుమాస్పదంగా వెళ్తున్న విషయాన్ని చుట్టుపక్కల వారు గమనించి ఆమెను పట్టుకొనే ప్రయత్నం చేయగా వారిని కొట్టి, కొరికి పరుగెత్తుతుంది. స్థానికులు ఈ విషయాన్ని స్థానిక రైల్వేపోలీసులకు, ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీంకుసమాచారం అందజేశారు. స్పందించిన వారు అటువైపుగా వస్తున్న రైలు కింద పడబోయిన మహిళను రక్షించి ప్రాణాలు కాపాడారు. మహిళ మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూహోం అనాథ ఆశ్రమానికి తరలించారు.

'ప్రజా సేవ చేసే వారే రాజకీయాల్లో రాణిస్తారు'

వేంసూరు, ఆగస్టు 4: ప్రజాసేవలో పదవీకి మాత్రమే విరమణ ఉంటుంది కానీ, ప్రజాసేవకు విరమణ ఉండదని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం స్థానిక రైతువేదికలో ఈ నెల 6న పదవీ విరమణ పొందనున్న మండల పరిషత్ పాలక వర్గానికి సన్మాన కార్యక్రమాన్ని ఎంపీడీవో రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. గతంలో పదవీకాలాన్ని పూర్తిచేసుకున్న మాజీ సర్పంచ్‌లు, బదిలీపై వెళ్లిన అధికారులు, కార్యదర్శులను, పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. జడ్పీటీసీ మారోజు సుమలత, వైస్‌ఎంపీపీ దొడ్డా శ్రీలక్ష్మీ, ఎంపీటీసీలు మందపాటి రాఘవరెడ్డి, నాయుడు వెంకటేశ్వరరావు, నున్నా రాంబాబు, పుచ్చకాయల ఝాన్సీలక్ష్మీ, పుచ్చకాయల లక్ష్మీ, కొమరవరపు భూలక్ష్మీ, కృష్ణకుమారి, మాజీసర్పంచ్‌లు ఎం.డీ.ఫైజుద్దీన్, కుక్కపల్లి సుధాకర్, పాల వెంకటరెడ్డి, నాయకులు వెల్ది జగన్మోహన్‌రావు, దాసర చంద్రశేఖర్‌రెడ్డి, పుచ్చకాయల సోమిరెడ్డి, ఎంపీవో రంజిత్‌కుమార్, రిటైర్డు ఎంపీడీవో రమేష్, బదిలీపై వెళ్లిన ఎంపీడీవో వీరేశం పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో పార్సిళ్లకు పిల్లి కాపలా..

ఎలుకల నివారణకు అధికారుల వినూత్న ఆలోచన

రోజూ రెండు పూటలా పాలు పోస్తూ పోషణ

ఆర్టీసీ కార్గో కార్యాలయంలో పాలు తగుతున్న పిల్లి

సత్తుపల్లి టౌన్, ఆగస్టు 4: సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న కార్గో పార్సిల్ సర్వీస్‌కు ఒక పిల్లి సెక్యూరిటీగా డ్యూటీ చేస్తోంది. 'అదేంటి? పిల్లి సెక్యూరిటీ గార్డు డ్యూటీ చేయడమేంటి!' అని అనుకుంటున్నారా? అయితే వివరాలు తెలుసుకోవాల్సిందే. సత్తుపల్లి ఆర్టీసీ కార్గో పార్సిల్ సర్వీస్ కార్యాలయంలోని పార్సిళ్లను కొన్నేళ్లుగా డ్యామేజ్ చేస్తున్నాయి. దీంతో వినియోగదారులు వచ్చి కార్గో సర్వీస్ ఇన్‌చార్జిని ప్రశ్నిస్తున్నారు. ఈ వాగ్వాదాలు నిత్యకృత్యంగా జరుగుతున్న క్రమంలో అక్కడి ఇన్‌చార్జికి, హమాలీలకు అక్కడే ఓ పిల్లి కన్పించింది. దీంతో వారికి ఓ ఆలోచన తట్టింది. ఎలుకల నివారణకు పిల్లే ప్రత్యామ్నాయమని భావించిన వారు.. అప్పటి నుంచి ఆ మార్జాలాన్ని రోజూ ఆ కార్యాలయంలో పెంచుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాల ప్యాకెట్ పాలు పోస్తున్నారు. దీంతో అది ఆ పాలు తాగుతూ ప్రతిక్షణం కాపలాకాస్తోంది. దీంతో ఎలుకల జాడ మటుమాయమైనట్లయింది.

వంతెన గుంతల మయం..

బ్రిడ్జిపై గుంతలో దిగబడిన ఆటో

వైరా రూరల్, ఆగస్టు 4: వైరా మండలం స్టేజీ పినపాక ప్రధాన రహదారిపై ప్రయాణం ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ఈ వంతెనపై ఏర్పడిన పెద్ద గుంతలో ఆ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. పెద్ద వాహనాల వేగానికి ఆ గుంతలు మరింతగా పెరిగిపోతున్నాయి. చిన్న వాహనాలు చక్రాలు ఆ గుంతల్లో దిగబడి పోతున్నాయి. దీంతో వాహనదారులు కిందకు దిగి ఆ వాహనాలను నెట్టి మరీ పైకి కదిలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరు వాహనదారులు ఈ గుంతలను గమనించి వాహనాలను నడుపుతుండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

నేడు జడ్పీటీసీలు, ఎంపీటీసీలకు వీడ్కోలు

ఖమ్మం రూరల్, ఆగస్టు 4: మండల పరిషత్ అధ్యక్షురాలు, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు సోమవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశామని ఎంపీడీవో ఎస్ కుమార్ ఆదివారం ఒక ప్రకననలో తెలిపారు.

రైతుబీమా దరఖాస్తుకు నేడు చివరి తేదీ

ఖమ్మం రూరల్, ఆగస్టు 4: రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు సోమవారంతో గడువు ముగుస్తుందని మండల వ్యవసాయశాఖ అధికారి వీ నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా పట్టాలు పొందిన రైతులు కస్నాతండా రైతువేదికలో దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తుతో పాటు రైతు, నామిని ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్‌లు జతపరచాలన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి

ఖమ్మం రూరల్/వేంసూరు/చింతకాని/పెనుబల్లి, ఆగస్టు 4: తహసీల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఖమ్మం రూరల్ తహసిల్దార్ పీ రాంప్రసాద్, వేంసూరు తహసీల్దార్ ఎంఏ రాజు, చింతకాని తహసీల్దార్ కూరపాటి అనంతరాజు, పెనుబల్లి తహసీల్దార్ గంటా ప్రతాప్ ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

నేడు దోస్త్ రిజిస్ట్రేషన్లకు చివరి రోజు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 4: డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు సోమవారం దోస్త్ ప్రత్యేక విడతకు చివరి రోజు అని ఎస్ఆర్‌అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ జాకీరుల్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా నమోదు చేయని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొరారు. రూ.400 అదనపు రుసుంతో రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉందని, ఈ నెల 7న సీట్లు కేటాయిస్తారని, 9 వరకు కళాశాలలో చేరవచ్చని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు మంత్రి తుమ్మల పరామర్శ

వెంకటరెడ్డి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రఘునాథపాలెం, ఆగస్టు 4: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. వేపకుంట్ల, చిమ్మపూడి, ఈర్లపూడి, పంగిడి, రాంక్యాతండా, కోటపాడు, కోయచలక గ్రామాల్లోని పలువురి మృతికి సంతాపం తెలిపారు. ఆయా గ్రామాల్లో పలు సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సాదు రమేశ్‌రెడ్డి, మానుకొండ రాధాకిశోర్, గుత్తా వెంకటేశ్వరరావు, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు జగన్, సైదులు, కరుణాకర్‌రెడ్డి, సుధాకర్, కోటేశ్ పాల్గొన్నారు.

జక్కంపుడి కుటుంబానికి పొంగులేటి పరామర్శ

జక్కంపూడి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సత్తుపల్లి, ఆగస్టు 4: తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన నాయకులు జక్కంపుడి కృష్ణమూర్తి, ఆయన సతీమణి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం జక్కంపుడి స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రాష్